

# జీవితం

గంధం వేంకాస్వామి శర్మ

"ఈకథకు మలుపు తెలియటంలేదు" రాసినంత వరకు కథను అర్ధాంగి సత్యవతికి విన్పించి, అన్నాడా అర్ధాంగుడు.

"అదే దొరుకుతుంది. కాస్త మధనపడండి" అంటూ నవ్వింది సత్యవతి.

"ఎంత ఆలోచించినా సబబైన పరిష్కారం..."

"చూడండి పంతులు గారూ! కాల్వలు గట్టిన నీరు ఓ చిన్న మట్టి బెడ్డ అడ్డం పడితే అక్కడాగుతుంది - ఎంతసేపు? ఆబెడ్డ మునిగిపోయేదాకా. తరువాత దాన్ని ముంచి పారుతుంది. లేదా పక్క నుంచి జాలువారి దాన్ని కోసివేసి మరీ సాగుతుంది. అలాగే మనసంతా ఈ సమస్యలో మునిగితే పరిష్కారం అప్పుడు బుద్ధికి మెరవులా తోస్తుంది. మీరు ముక్కలు వేయండి - వేస్తూ ఉండండి." దరహాసం చిందించింది సత్యవతి.

ఆ రాత్రి ఆదమరచి నిద్రపోయాడు. తెల్లవారగట్ల నిద్ర మెలకువ రాలేదు. ఐదు దాటే పాటికి ఆవిడ గొంతుక "శ్రీ శ్రీనివాస జగదేక దయైక సింధో" అని ఆ శ్రీనివాసుడికి సుప్రభాత సేవ లందిస్తున్నది. కన్నుల్ని అరమోడ్చి, ధ్యానంతా అటు తిప్పి వింటున్నాడు. 'ఆ మాధుర్యం ఆ శ్లోకాల అమరికలో ఉందా, ఆవిడ మృదు మధుర మంజుల గాత్రంలో ఉందా?' అనిపించింది. 'పూవుకు తావి అబ్బితే సౌందర్య శోభ ఇనుమడిస్తుందా. ఆ సుగంధ ఆఘ్రాణించటం వల్ల ఆకర్షింపబడతారా, పూవుకు సౌందర్యానికి ఆకర్షింపబడుతారా?' అలా ఆ ఆలోచనలోకి జారిపోయాడు.

"శ్రీనివాసుడు మేల్కొని చాలా సేపై శ్రీవారూ లేస్తారా?" అంటూ సత్యవతి దీ తీసింది. లేచాడు. కాలకృత్యాలన్నీ తీర్చుకొని, వాణ్ణి పలకరించి, "చిక్కని పాలపై మిసిమి మీ మీగడ చక్కెర పంచదారతో" మేళవించి ఆ అందించిన పాల గ్లాసు తీసుకొని ఆ మాధుర్యా

స్వాదిస్తూ వచ్చి కుర్చీలో కూర్చున్న వాడు స్తుపోయాడు!

ఎదురుగా తనకు మళ్ళబడని కథ పూర్తి యబడి - "ఓం పూర్ణమిదం - శ్శాంతిశ్శాంతిః" న్న శాంతి పాఠంతో దర్శన మిచ్చింది. తాను ల్లల మళ్ళీ పిన వీరభద్రుడైనంతగా ంగిపోయాడు. జైమినీ భారతాన్ని అతడి రాణి ణి రాసిం దన్నాడు. ఈ రోజే కాడి క్రిందకు రాక మురాయిస్తున్న గిత్తలాంటి కథను తన రాణి - త్యవతి మళ్ళగొట్టి మలుపునిచ్చి కంచికి ంపిందన్న ఊహతో గబగబా చదివాడు. కండ్ల ంట అశ్రుధార.

"సత్యా!" అంటూ గావుకేక పెట్టాడు.

"ఏమిటండీ!" అంటూ వచ్చింది. అతణ్ణీ, చేతిలోని కాగితాల్నీ చూస్తూనే విషయాన్ని గ్రహించింది. "ఓ అదా!" అంటూ ఓ నవ్వు నవ్వింది.

"ఇలా ఎందుకు రాశావు? నే నీ 'ఊహను'ను ఊహలోనైనా భరించగలనా!" అంటూ ఆవిణ్ణి దగ్గరకు లాక్కొని తన హృదయానికి హత్తుకుంటూ విలవిల్లాడిపోతున్నాడు.

"ఛీ! ఏమిటండీ మీరు మరీని! ఇది కథండీ. కథకు కాళ్ళూ ముంతకు చెవులూ ఉండవన్న సామెత వినలేదూ!" అంటూ సత్యవతి అతడి ముఖంలోకి చూస్తూ కండ్లను తుడుస్తూ అనునయించింది.

"చూడు సత్యా! ఆ కథలో మనతో ముడిబడి ఉన్న గాథ ఎక్కువ. మలుపుకోసమని నీవు ఇంత అమాయిత్వంగా నీవు మరణించినట్లూ, నే నామెను చేసికున్నట్లు రాస్తావా! ఇంతకన్నా అన్యాయం మరొకటుంటుందా?" ఆక్రోశించాడు.

ఆవిడ అనునయించింది. మంచం మీద కూచొని అతని తలను ఒళ్ళో పెట్టుకుంది. ముఖాన్ని తన వైపు తిప్పుకుంది. ముందుకు వంగి మృదువుగా నొసలును ముద్దెట్టుకుంది. "పిచ్చి పంతులు గారూ! మీ కో రహస్యం చెప్పనా?" అంది.

తనను సంభాళించుకొని చెప్ప మన్నట్లు చూచాడు. "సరస్వతీ దేవి స్త్రీ గదా!" అంది అదేదో గొప్ప రహస్యాన్ని జెప్పినట్లు. "అహా!" అన్నాడు అతడు. ఆవిడ నవ్వింది. 'ఔను' అంది. ఇక ఆ ప్రవాహం ఎలాగూ ఆగదుగదా అన్నట్లు చూచాడు 'కానీ' అనటానికి 'ఊ' అన్నాడు నాసికతో.

సత్యవతి అలవోకగా నవ్వింది. 'వినండి' అంటూ -

"ప్రతి స్త్రీ తన భర్త ఓ మహా మనీషి అన్న అన్న నమ్మకంతోనే సంసార జీవితాన్ని గడుపుతుంటుంది. అయినా అతడి దృష్టిలో తనూ గొప్ప వ్యక్తిగా చలామణీ కావాలన్న కుతూహలం అంతర్గతంగా అనవరతమూ అంటిపెట్టుకొని ఉంటుంది. దాన్ని నిరూపించుకోవాలన్న తపన ఆవిణ్ణి అనుక్షణం ఆవహించి ఉంటుంది.

"తన కోసం భర్త అడగకుండానే తెచ్చిన చీరని తీసుకొని మురిసిపోతూ కూడా ఈ రంగు చీర కా రంగు అంచు అయితే బాగుండేది అని ఓ చిన్ని లొసుగు నాపాదిస్తుంది. పోనీ తిరిగి ఇచ్చేస్తానంటే అబ్బే సుతరామూ ఒప్పుకోదు. పెట్టెలో భద్రపరుస్తుంది. అలాగే మామిడి పిందెల గొలుసు, జిగినీతో సహా తెస్తే, ఈ నీలానికి బదులు కెంపుగానీ, పచ్చగానీ అయితే బాగుండే దంటుంది. అది స్త్రీ స్వభావం. తనఆధిక్యతనూ, తెలివితేటలనూ నిరూపించుకోవాలన్న చిత్తచాపల్యం.

"అలాగే బ్రహ్మ తన సృష్టిలో శ్రేష్ఠమైన మానవుణ్ణి సృష్టిస్తూ తయారుచేసిన కపాలాల నెన్నుదుట ఆ జీవి గ్రహపాట్లను, అగచాట్లనూ రాసి ఆరబెడతాడు కుమ్మరికుండల్నారబెట్టినట్లు. ఆ రాతలను సరస్వతీ దేవి చదువుతుంది. "ఇలా సాగించారేమిటీ అలా రాస్తే బాగుండేది!" అంటుంది. కాని బ్రహ్మ రాత మారదు. అది జీవితంగా సాగుతుంది కపాలధారికి.

"సరస్వతీదేవి చెప్పింది కథగా మిగులుతుంది. ఇదండీ కథకూ - జీవితానికీ గల సంబంధం.

"మనం రాసింది కథ. నిశ్చింతగా ఉండండి. ఆ మలుపు బాగుంది ఆ కథకు. పంపండి - ఇద్దరి పేర్లూ పెట్టి" అంటూ గలగల్లాడింది సత్యవతి.

*** *** ***

సత్యవతి రాసిన కథ కథగా మిగలలేదు. అదే జీవిత గాథ అయింది. మరి ఆవిడ సత్యవతి గదా! విధి రాతనే రాసి ఉంటుంది.


రుచికరమైన అభినవ పోషకాహారం చక్కటి అభిరుచికి నిదర్శనం...........

బోనీమిక్స్‌తో రోజంతాశక్తి, అనుక్షణం ఉరకలు వేసే ఉత్సాహం, బోనీమిక్స్ పౌష్టికాహారము రుచికరమైనపండ్లు,ఫలములు, శక్తివంతమైన ధాన్యసారములు, విటమిన్లు కలిగి ఉన్నది.

రోజానా 100% ప్రొటీన్‌యుక్త పరిపూర్ణ శాఖాహారం. రోజానా తో మీరు ఊహించగలిగినన్ని ఎన్నో రుచికరమైన వంటకాలు తయారుచేసుకోవచ్చును. ఇప్పుడు మీ అభిమాన దుకాణంలో లభ్యం.

VEEYES




HF
Hindustan Foods Ltd.
Dempo House, Campal, Panaji - Goa. 403 001.
Tel.: (832) 223256, 224556 Fax: (832) 225098

CONTAINS NO ARTIFICIAL FLAVOUR OR COLOUR

